C - 41

# Entrance Examinations, February 2013
## M.Phil. Telugu

Maximum Marks : 75      Time : 2 Hours

Hall Ticket No. | | | | | | | | |

**General Instructions :**

1. Write your Hall Ticket Number in the OMR Answer Sheet and also in the space provided above.
2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type leading to disclosure of their identity in any part of their OMR Answer sheet.
3. **This paper consists of 75 objective type questions** of ONE MARK each. All are compulsory.
4. Answers are to be marked on the OMR answer sheet following the instructions provided thereupon.
5. Hand over the OMR answer sheet at the end of the examination to the Invigilator.
6. No additional sheets will be provided. Rough work can be done in the question paper itself.

# UNIVERSITY OF HYDERABAD

C-41

## M.Phil. TELUGU : 2013

### OBJECTIVE TYPE QUESTIONS ( MARKS – 75)

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం. దానిని O.M.R. షీట్ లో గుర్తించండి

1. దేశి సాహిత్యంలో వివిధ ప్రక్రియలు పరిఢవిల్లిన యుగం –

   A. శివకవియుగం B. దక్షిణాంధ్రయుగం C. రాయలయుగం D. శ్రీనాథయుగం

2. తొలి తెలుగు క్షేత్ర మహత్త్వ వచన కావ్యము -

   A. శ్రీరంగ మహత్త్వము B.సారంగధరచరిత్ర C. విష్ణుపురాణము D. మాఘమాహాత్మ్యము

3. పొట్టి శ్రీరాముల జీవితం ఇతివృత్తంగాగల కావ్యం -

   A. ఆంధ్రావళి B. ఆంధ్రప్రశస్తి C. ఆంధ్రాభ్యుదయం D.ఆంధ్రపౌరుషం

4. శుకసప్తతి లోని కథలసంఖ్య -

   A. 30 B. 70 C. 37 D.73

5. కలభాషిణీ మణికంధరుల నాయికా నాయకులుగా గల కావ్యం -

   A. నరసభూపాలీయం B. వసుచరిత్ర C. కళాపూర్ణోదయం D.ప్రభావతీ ప్రద్యుమ్నం

6. ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు –ఇటువంటి పద్యంగల మరో కావ్యం -

   A. మనుచరిత్ర B. వసుచరిత్ర C. పారిజాతాపహరణము D. ఆముక్తమాల్యద

7. కావ్యనాయికను 'కలకంఠవధూ కలకాకలీ ధ్వని 'తో ఏడిచిందని వర్ణించినవాడు -

   A. అల్లసాని పెద్దన B. రామరాజ భూషణుడు C. నంది తిమ్మన D. శ్రీనాథుడు

8. జగడంపు టోరెంపు జడదారి – అనగా

A. పరశురాముడు B. నారదుడు C. తుంబురుడు D. భీముడు

9. నాచన సోమనాథుని స్వగ్రామం -

A. నెమళ్లదిన్నె B. హంసల దీవి C. పెంచికల దిన్నె D. శ్రీకాకుళం

10. ఆంధ్ర కౌముది ఈ గ్రంథంలో అంతర్భాగం -

A. ఆంధ్ర శబ్దచింతామణి B. సర్వలక్షణ శిరోమణి

C. కవిలోక చింతామణి D.కవి సంశయ విచ్ఛేదము

11. రాజుచే కనకాభిషేకం చేయించుకొన్న కవయిత్రి -

A. ముద్దు పళని B. మొల్ల C. తిమ్మక్క D. రంగాజమ్మ

12. కర్మభూమిలో పూసిన ఓ పువ్వా ---- పాటరచయిత

A. ఆరుద్ర B. యువక C. గద్దర్ D. బొజ్జా తారకం

13. లవణరాజు కల కి మాతృక -

A. జ్ఞానవాసిష్ఠము B. వాల్మీకి రామాయణము

C. మహాభారతము D. అధ్యాత్మరామాయణము

14. హేతువాదనేపథ్యంలో రాసిన నాటకం -

A. హరిశ్చంద్ర B. శంబూకవధ C.కన్యాశుల్కం D. వరవిక్రయం

15. మల్టీనేషనల్ ముద్దు – అనే కవితను రాసినవారు -

A. పాటిబండ్ల రజని B. జయప్రభ C. విమల D. కొండేపూడి నిర్మల

16. శశికళ అనే గేయకావ్యకర్త -

A. పుట్టపర్తి B. బాపిరాజు C.పాపయ్యశాస్త్రి D. దువ్వూరి

17. నా గీతం నరజాతి విముక్తి సంగీతం – అన్నవాడు

A. కుందుర్తి B.శ్రీ శ్రీ C. పఠాభి D. దాశరథి

18. అగ్నివీణ రాసిన కవి -

A. దాశరథి B. ఆరుద్ర C. అనిశెట్టి D. విద్వాన్ విశ్వం

19. కన్ను - కళ్ళు , అలాగే దంతార్థక పళ్లు కి ఏకవచనం పన్ను అనుకోడాన్ని ఇలా అంటారు -

A. వర్ణసమీకరణం B. సాదృశ్యం C. అర్థాపకర్ష D. ఏదీ కాదు

20. అచ్చతెనుగు, దేశ్యము ఒక్కటేనన్న లాక్షణికుడు -

A. అడిదం సూరకవి B. మంచెళ్ల వాసుదేవకవి C. వెల్లంకి తాతంభట్టు D. అప్పకవి

21. సులభవ్యాకరణం రచించినవారు -

A. కందుకూరి వీరేశలింగం B. వావిలికొలను సుబ్బారావు

C. రావిపాటి గురుమూర్తి శాస్త్రి D. గురజాడ అప్పారావు

22. తద్భవానికి మరో పేరు -

A. తజ్జా B. తత్సమా C. తత్తుల్యా D. దేశ్యా

23. System of articulation – అంటే

A. భాషోత్పత్తి వ్యవస్థ B. శ్వాసకోశ వ్యవస్థ

C. ఉచ్చారణవ్యవస్థ D. భాషా ప్రచార వ్యవస్థ

24. Labials – అంటే

A. కంఠ్యాలు B. ఓష్ఠ్యాలు C. మూర్ధన్యాలు D.తాలవ్యాలు

25. అతనికి తెలుగులో ప్రవేశం ఉంది – ఈవాక్యంలో లో ఈ అర్థంలో ప్రయుక్తమైంది

A. నిర్ధారణ B. అభివ్యాపక C. ఔపశ్లేషిక D. వైషయిక

26. ద్రావిడ భాషలు -

A. ప్రత్యయ రహితాలు B. సంశ్లేషణాత్మకాలు C. వికరణాత్మకాలు D. ఏదీకాదు

27. గోండు భాషలో వ్యతిరేక క్త్వార్థక ప్రత్యయం -

A. అక B. వక C. వాక్ D. క

28. Assimilation – అన్న మాటకు తెలుగులో సమానార్థకం -

A. వర్ణసమీకరణం B. వర్ణలోపం C. వర్ణాగమం D.వర్ణవ్యత్యయం

29. కర్మ జడవాచకమైనపుడు ద్వితీయా విభక్తి చేర్చడం -

A. నియతం B. క్వాచిత్కం C. ఐచ్ఛికం D. ప్రాసంగికం

30. పోయేదేమీ లేనోళ్లం – కవితా సంకలనాన్ని రాసిన శంబుక అసలు పేరు -

A. సాహు B. ప్రత్తిపాటి మల్లేశ్వర రావు C. బి.యస్.రాములు D.శివసాగర్

31. ఈ కింది వరుసలో ఇమడనిది -

A. వర్గీకరణం B. ఏకీకరణం C. అల్లేటి అల D. గబ్బిలం

32. సుగాత్రీ శాలీనుల వృత్తాంతం ఈకావ్యం లోది -

A. పారిజాతాపహరణం B. కళాపూర్ణోదయం C. విజయవిలాసం D. వసుచరిత్ర

33. విజ్ఞానేశ్వరీయము ఈ శాస్త్రసంబంధమైనది -

A. నీతిశాస్త్రము B.అర్థశాస్త్రము C. కామశాస్త్రము D.ధర్మశాస్త్రము

34. ద్విపద బసవపురాణమును పద్య పురాణముగ రచించినవాడు -

A. పిడుపర్తి సోమన B. నాచన సోమన

C. ప్రోలుగంటి చెన్న శౌరి D. నన్నెచోడుడు

35. పేరు లేకుండా నిగమశర్మ అక్కగా మాత్రమే ప్రసిద్ధిపొందిన పాత్ర గల ప్రబంధం -

A. శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం B. పాండురంగ మాహాత్మ్యం

C. శివరాత్రి మాహాత్మ్యం D. ఘటికాచల మాహాత్మ్యం

36. విలాసమను పేరుతో లభిస్తున్న మొదటి కావ్యము -

A. హరివిలాసము B.చాముండికా విలాసము C.హరవిలాసము D.విజయవిలాసము

37. రఘుకులతిలక శతకమును రచించినవారు -

A. అయ్యలరాజు తిప్పయ B. వీరరాఘవకవి C.రామదాసు D. దిట్టకవి రామచంద్ర కవి

38. కలమున్ ఖడ్గము పట్టు వీరుడవు అని తిక్కనను ప్రశంసించిన కవి -

A. విశ్వనాథ B. ఆత్రేయ C. గుఱ్ఱం జాషువా D. శ్రీ శ్రీ

39. కట్టమంచి రామలింగారెడ్డి ప్రతిపాదించిన విమర్శ సూత్రం -

A. భావనాశక్తి B. ఆలంకారిక ప్రయోగం C.ప్రతీకాత్మకత D. రసత

40. గతి తార్కిక చారిత్రక భౌతికవాదం ఆధారంగా చేసే విమర్శ , సాహిత్యాన్ని ఈదృష్టితో పరిశీలిస్తుంది -

A. ఆలంకారిక B. తులనాత్మక C. సౌందర్య D. ఆర్థిక

41. Poetry is criticism of Life అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవాడు -

A. మాథ్యూ ఆర్నాల్డ్ B. అరిస్టాటిల్ C. కాలరిడ్జ్ D. ఇలియట్

42. ఇంకానా ఇకపై సాగవు – అనే కథా సంకలనకర్త -

A. రాచపాళెం చంద్రశేఖర రెడ్డి B. కె.లక్ష్మీ నారాయణ C. జూపాక సుభద్ర D. భార్గవీరావు

43. నిబద్ధత, నిమగ్నత, నిబిడత అనేవి ఆధునిక విమర్శసూత్రాలుగా ప్రతిపాదించినవారు -

A. కట్టమంచి రామలింగారెడ్డి B. కొలకలూరి ఇనాక్

C. వల్లంపాటి వెంకటసుబ్బయ్య D. విశ్వనాథ సత్యనారాయణ

44. రసం అనుకార్యనిష్ఠమని చెప్పే వాదం పేరు -

A. అనుమితి వాదం B. భుక్తి వాదం C. ఉత్పత్తి వాదం D.అభివ్యక్తి వాదం

45. విమర్శక పారిజాతం గ్రంథ రచయిత -

A. పురాణం సూరి శాస్త్రి B. నందితిమ్మన C. విశ్వనాథ D.వెన్నేటి రామచంద్ర రావు

46. కవులు సప్తవిధాలని వర్గీకరించిన లక్షణ గ్రంథం -

A. కావ్యప్రకాశం B. ధ్వన్యాలోకం C. కావ్యమీమాంస D.అప్పకవీయం

47. ఉపరూపకం - అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించినవాడు -

A. విశ్వనాథ కవిరాజు B. కోలాహలుడు C. అభినవగుప్తుడు D. దండి

48. పెద్దబాలశిక్ష రూపొందించడానికి ప్రోత్సహించిన ఆంగ్లేయుడు -

A. మేస్టర్ కుళులో B. సి.పి. బ్రౌన్ C. బ్రగ్ మన్ D. ఫిల్ మోర్

49. దళిత సమస్యను విప్లవోద్యమ దృష్టితో చూసిన కవిత -

A. మాదిగ మేనిఫెస్టో B. చండాల చాటింపు C. నడుస్తున్న చరిత్ర D. దళిత మేనిఫెస్టో

50. Historical Grammar of Teugu - రాసినవారు

A. భద్రిరాజు కృష్ణమూర్తి B. కోరాడ మహాదేవ శాస్త్రి

C. అమరేశం రాజేశ్వర శర్మ D. వడ్లమూడి గోపాలకృష్ణయ్య

51. నాయికకు అనేకులపట్ల అనురాగం ఉన్నట్లు వర్ణిస్తే -

A. రసభంగం B. భావాభాస C. రసాభాస D. భావశబలత

52. తెలంగాణా పోరాట నేపథ్యంతో వెలువడిన తొలి తెలుగు నవల -

A. ప్రజలమనిషి B. మోదుగుపూలు C. శిథిలాలయం D. మృత్యుంజయులు

53. అల్పజీవి నవలలో సుబ్బయ్యపాత్ర ఈ మానసికభావాన్ని వ్యక్తంచేసింది -

A. ఆత్మన్యూనతాభావన B. ఆత్మాధిక్యభావన C. ఆత్మాపరాధభావన D.పూరకభావన

54. నాటకాన్ని చాక్షుష క్రతువుగా వర్ణించినవాడు -

A. భరతుడు B. కాళిదాసు C. భవభూతి D. భాసుడు

55. నా యెఱుక అనే స్వీయచరిత్ర రాసినవారు -

A. కందుకూరి B.గురజాడ C. శ్రీపాద D. ఆదిభట్ల

56. కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి రాసిన వ్యాస సంపుటి -

A. ఉపన్యాస పయోనిధి B. వ్యాసచంద్రిక C.వ్యాసమంజరి D.హితసూచని

57. మట్టిగుండె కథారచయిత -

A. అల్లం రాజయ్య B. పాపినేని శివశంకర్ C. వాకాటి D.వీరాజీ

58. పుణ్యభూమీ కళ్లు తెరు అనే నవలను రాసినవారు -

A. రంగనాయకమ్మ B. వాసిరెడ్డి సీతాదేవి C. బీనాదేవి D. మల్లాది వసుంధర

59. వృత్తి అనే పదం -

A. వ్యాకరణ సంబంధి B. కావ్యసంబంధి C. సమాజసంబంధి D. ఈ మూడింటి సంబంధి

60. తత్పురుష సమాస లక్షణానికి భిన్నంగా ఉన్నసమాసం -

A. రాజపురుషుడు B. మధ్యాహ్నము C. నెలతాల్పు D. పితృసముడు

61. చింతాకు లోని సంధి -

A. సవర్ణదీర్ఘ సంధి B. పరరూపసంధి C. అత్వసంధి D. పూర్వరూపసంధి

62. వయోపరిమితి , జయంతోత్సవం – ఇవి వ్యాకరణ రీత్యా -

A. అసాధువులు B. సాధువులు

C. ఒకటోది తప్పు,రెండోది ఒప్పు D. ఒకటోది ఒప్పు రెడోది తప్పు

63. భయపడె – ఇక్కడ లోపించిన మువర్ణం -

A. కర్త్రర్థకం B. కర్మార్థకం C. కరణార్థకం D.ఏదీకాదు

64. ఉపయోగము అనే పారిభాషిక పదానికర్థం -

A. సాధనము B. ప్రయోజనం C. అనియత విద్యాభ్యాసం D. నియత విద్యాభ్యాసం

65. శార్దూలం లోని మొదటి గురువును రెండు లఘువులుగా మారిస్తే ఈ వృత్తం ఏర్పడుతుంది -

A. చంపకమాల B. మత్తేభం C. మత్తకోకిల D. మందాక్రాంత

66. సీతతో కూడ రాముడు అడవికి వెళ్లాడు – ఇక్కడ తో ఈ అర్థంలో వచ్చింది -

A. కరణ B. కర్తృ C. కారణ D. అప్రధాన

67. సర్వేశ్వర శతకం ఏవృత్తాలలో రచింపబడింది -

A. మత్తేభ శార్దూలాలలో
B. ఉత్పల చంపకమాలలలో
C. మత్తేభ చంపక మాలలలో
D. ఉత్పల శార్దూలాలలో

68. జపాన్ హైకూ లను తెలుగులోకి అనువదించినవారు -

A. పెన్నా శివరామకృష్ణ
B. బి.వి.వి.ప్రసాద్
C. గాలి నాసర రెడ్డి
D. ఇస్మాయిల్

69. 'జ్ఞాన మొక్కడి సొత్తు కాదన్నా అది సర్వజాతుల సంపదోరన్నా' – అన్నవారు

A. మాస్టర్జీ
B. నాజర్
C. గద్దర్
D. వంగపండు

70. నరమేధం – కథానికా రచయిత -

A. అల్లం శేషగిరి రావు
B. వీరాజీ
C. వాకాటి
D. హేమలత

71. తెలుగు జనానా అనే స్త్రీల పత్రికకు సంపాదకులు -

A. రాయసం వెంకట శివుడు
B. ముట్నూరి కృష్ణారావు
C. న్యాపతి రాఘవరావు
D. కొండా వెంకటప్పయ్య

72. నాట్యావధానానికి ప్రాచుర్యం కల్పించినవారు -

A. తిరుపతి వేంకటకవులు
B. ధారా రామనాథశాస్త్రి
C. వేలూరి శివరామ శాస్త్రి
D. స్థానం నరసింహారావు

73. 'ఆంధ్ర నాటక పితామహుడు' అనే బిరుదు వీరికి ఉంది -

A. బళ్లారి రాఘవ
B. సోమరాజు రామానుజరావు
C. ధర్మవరం కృష్ణమాచార్యులు
D. కోగంటి గోపాల కృష్ణయ్య

74. 'ఒక అందమైన పోయెం అంటే దానికి ఒక గుండె ఉండాలి' అన్నవాడు –

A. సి నా రె B. కృష్ణశాస్త్రి C. తిలక్ D.శేషేంద్ర

75. పాలింకి పోవడానికున్నట్టు మనసింకి పోవడానికీ మాత్రలుంటే ఎంతబావుండు అన్న కవయిత్రి -

A. పాటిబండ్ల రజని B. శ్రీమతి C. సావిత్రి D. కొండేపూడి నిర్మల